# అభివృద్ధిలో విద్యానగర్ కాలనీ ఆదర్శంగా నిలుపుతా

**–ప్రాథమిక ఉప కేంద్రం ప్రారంభం**

**–ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**









చుంచుపల్లి , ఎన్ 45 న్యూస్ ,మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామం నందు పదహారు లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మౌలిక వసతులు కల్పించడానికి ముమ్మర ప్రయత్నం చేస్తున్నామని అయన అంటూ , విద్యానగర్ కాలనీ గ్రామంలో అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని , గ్రామంలో సిసి రోడ్లు , డ్రైనేజీలు , మంచినీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పిస్తున్నామని , బైపాస్ రోడ్డును త్వరలో నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ చేపడతామని ఆయన అన్నారు . ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం వైద్య శాఖ సిబ్బంది , స్థానిక నాయకులు ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి భాస్కర్ నాయక్ , తహసిల్దార్ పి. కృష్ణ , ఎంపీడీవో సుభాషిని , పంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా , మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి , బిక్క సాని నాగేశ్వరావు , జకరయ్య , పోలుమూరి శ్రీనివాస్ , యంద్రా మహేష్ , శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మణ్ నాయక్ , చంద్రయ్య ,రామకృష్ణ , అమర్, దుర్గ , వివిధ పార్టీ నాయకులు , వైద్య శాఖ సిబ్బంది , స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన.




బయ్యారం ఎన్ 45 న్యూస్-వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే “తిరోగమన చర్య”గా పేర్కొంది.ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు.ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు కేంద్ర సర్కార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా,షేక్ ఖాసిం పీరా,షేక్.జిలాని,షేక్ యాకుబ్ పాషా,షేక్ యాకుబ్ పాషా,షబ్బీరుద్దీన్,మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్,మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్,సయ్యద్ మౌలా,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు.

## -బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల



బయ్యారం,ఎన్ 45 న్యూస్, బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైన అటవి జంతువుల ను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అడవిని రక్షించి,అడవి జంతువుల సంరక్షణ చేయడంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని,మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో,అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి ఇల్లందులో

## ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన,  మానవహారం




ఇల్లందు ఎన్ 45 న్యూస్,   కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం లో ఉన్న అన్ని మసీదుల్లో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అందరూ మానవహారముగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో  వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలో మానవహారం నిర్వహించారు .ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు .






మానవహర కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం యువకులు అందరూ ఈ  కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి నర్సయ్య

## సీతారామ ప్రాజెక్ట్ మీద అఖిలపక్షం ఏర్పాటు కోసం



ఇల్లందు (అర్బన్ ఎన్ 45న్యూస్  దొడ్డ రాజు ) సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని ఇల్లందు అఖిలపక్ష నేతలు అధికారులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో మార్చి 18, న అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  సమక్షంలో మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో ఇల్లందు అఖిలపక్ష నేత గుమ్మడి నరసయ్య ని పిలిపించుకొని సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో జరుగుతున్న విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని, ముఖ్యమంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని ఆదేశాల మేరకు శు క్రవారం  గుమ్మడి నర్సయ్య , గోపగాని శంకర్రావు బండారు మోహన్ రావు, జల సౌధలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిశారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి  ఆహ్వానిస్తాం అని తెలియజేసినట్లు పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు.కంపాటి పృథ్వి తెలిపారు